దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

## వరంగల్‌కు క్యాన్సర్ హాస్పిటల్

**తొలి సమయం హైదరాబాద్**

వరంగల్‌లో ప్రభుత్వ క్యాన్సర్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. వరంగల్ రీజనల్ కేన్సర్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల ప్రజాప్రతినిధులు, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయా జిల్లాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై దామోదర్ రాజనర్సింహ మంగళవారం సమీక్ష నిర్వహించారు. తమ నియోజకవర్గాల్లోని హాస్పిటళ్లలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రుల బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. ఎమ్మెల్యేల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని, వారు చెప్పిన సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంజీఎం హాస్పిటల్‌లో ప్రస్తుతం 29 స్పెషాలిటీల్లో వైద్య సేవలు అందిస్తుండగా, మరో 9 సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నిమ్స్ తరహాలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఎల్‌వోసీలు మంజూరు చేస్తామని, అత్యాధునిక పరికరాలు, అవసరమైన వైద్య నిపుణులు, సిబ్బందితో పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. జనగామ, నర్సంపేట జనరల్ హాస్పిటళ్లు, మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

సంపుటి: 3 | సంచిక : 210 | బుధవారం 05. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక మార్పు..

- సెప్టెంబర్ 1 నుంచి వాటికి నో బిల్స్
- సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- టీ-ఫైబర్ పురోగతిపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం
- సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ ఇంటర్నెట్ సేవల బిల్లులను ప్రాసెస్ చేయవద్దు
- ఎలాంటి చెల్లింపులు జరపవద్దని మంత్రి స్పష్టం

**తొలి సమయం హైదరాబాద్**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ ఒకటి నుంచి కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. ఆ గడువు దాటిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవల నిమిత్తం ప్రైవేట్ ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దని స్పష్టం చేశారు. మంగళవారం సెక్రెటేరియట్‌లో టీ-ఫైబర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మంత్రి మాట్లాడుతూ.. టీ-ఫైబర్ నెట్‌వర్క్ వినియోగం ద్వారా ఏటా ప్రభుత్వానికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశముందని వెల్లడించారు.



## పోలీస్ నియామకాల్లో కుట్రలకు చెక్!

### 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియపై సీఎం రేవంత్ అత్యవసర సమీక్ష

- ప్రశ్నపత్రాల నుంచి ఫలితాల వరకు పూర్తి పారదర్శకతకు ఆదేశాలు
- దళారులు, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా




తెలంగాణలో పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను తీవ్రంగా ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియను భంగపరచేందుకు కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర స్వార్థ శక్తులు కుట్రలు పన్నుతున్నట్లు నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్, సీనియర్ అధికారులతో సీఎం సచివాలయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.



## కల్తీ మసాలాల గుట్టురట్టు!

- 13 సంస్థలపై హెచ్-ఫాస్ట్ మెరుపుదాడులు
- 25 టన్నుల కల్తీ మసాలాలు.. 89 టన్నుల ముడి పదార్థాల స్వాధీనం
- క్యాన్సర్ కారక రసాయనాల వినియోగం..
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి

## ప్రజా పోరాటాలతోనే ఈ20 నుంచి విముక్తి

- ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్
- శ ప్రజలకు విముక్తి కలగాలంటే వందల మంది సరిపోరు
- పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.
- ఈ నేపథ్యంలో ఈ20 ఇంధన విధానానికి వ్యతిరేకంగా సేకరణ
- "గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఆప్ ఎమ్మెల్యేలు ఉన్నారు.
- అక్కడ కూడా ఈ 20 విధానాన్ని వ్యతిరేకిస్తాం



## ఇకపై మండలాల్లో ప్రజావాణి!

**తొలి సమయం హైదరాబాద్**

: ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమంపై ఫోకస్ పెట్టింది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో మాత్రమే నిర్వహిస్తున్న ప్రజావాణిని ఇకపై ప్రతి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో కూడా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. ప్రజలు తమ వినతులు, సమస్యలను నేరుగా అధికారులకు అందజేసే అవకాశం కల్పించనున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు. ఈ విధానంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు



జిల్లా లేదా రాష్ట్ర కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ మండల కేంద్రంలోనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించనుంది. ప్రజల సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## గాలిలో దీపంలా వైద్య విధాన పరిషత్

- అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు
- ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
- కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



## కాళేశ్వరం ప్రాముఖ్యత మరోసారి రుజువైంది

- ఎస్సారెస్పీకి గోదావరి జలాల ఎత్తిపోతలపై కేటీఆర్ హర్షం
- 'కాంగ్రెస్ ప్రచారాన్ని నీరే ఖండిస్తోంది' అంటూ ఎక్స్‌లో వ్యాఖ్యలు



## కేసు నమోదు చేస్తే అధికారుల బదిలీ ఎందుకు?

- 'మోదీపై పోస్టులకు కేసు పెడితే శిక్ష.. రాహుల్‌పై అయితే వదిలేస్తారా?'
- డీసీపీ ఆనంద్‌బాబు బదిలీపై సీఎంను ప్రశ్నించిన కిషన్‌రెడ్డి



## నిమ్స్‌లో యువతిపై అసభ్య ప్రవర్తన!

- చికిత్స పొందుతున్న బాధితురాలిని వేధించిన అటెండర్
- బాధిత కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు



## స్నేహబంధానికి ఆషాఢం అందాలు

- అక్షయ మహిళా సంఘము ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే గాజుల వేడుకలు ఘనం
- అర్పణపల్లిలో మహిళల సందడి.. కేక్ కటింగ్‌తో వేడుకలు..
- చిన్నారుల సందడితో పండుగ వాతావరణం





మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో అక్షయమహిళా సంఘము ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డేతో పాటు ఆషాఢం గాజుల వేడుకలను మహిళలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అక్షయ సమైక్య మహిళా సంఘం సీఏ గంధసిరి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ సాగింది. ఈ వేడుకల్లో భాగంగా మహిళలు ఒకరికొకరు గాజులు తొడిగించుకుంటూ ఆషాఢ మాస విశిష్టతను చాటారు. అనంతరం ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. మహిళల నవ్వులు, ఆప్యాయతలు, సందడితో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్నిసంతరించుకుంది. కార్యక్రమానికి హాజరైన చిన్నారులు ఆటపాటలు, ఉత్సాహంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళల ఐక్యత, స్నేహం, పరస్పర సహకారాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఏ లావణ్య మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగడంతో పాటు సంప్రదాయాలను, సాంస్కృతిక విలువలను కాపాడాలని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ మహిళా సంఘం సభ్యులు, గ్రామ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ శ్రేణులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్

### గాయపడిన మరిపెడ మండల అధ్యక్షుడు రఘువీర్ రెడ్డిని పరామర్శ



**తొలి సమయం - దంతాలపల్లి, ఆగస్టు 04,**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్ర నాయక్ స్పష్టం చేశారు. ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డిని మంగళవారం హనుమకొండలోని వారి స్వగృహంలో విప్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న విప్, ప్రభుత్వం తరపున అన్ని వైద్య సహాయాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుంది అని విప్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, దంతాలపల్లి మండల సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్




**తొలి సమయం మహబూబాబాద్, ఆగస్ట్.04**
వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లాలోని మండల ప్రాథమిక వైద్యాధికారులతో గూగుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గూడూరు, కోమట్ల గూడెం, కొత్తగూడ, తీగల వేణి, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రత్యేకమైన సీజనల్ వ్యాదులలో భాగంగా విష జ్వరాలు, అతిసారం, పాము, తేలు కాటు మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రత్యేకంగా డెంగ్యూ ,మలేరియా జ్వరముల వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా సూచిస్తూ, జాతీయ ఆరోగ్య కేంద్రాల పథకాలపై సమీక్షించి, లక్ష్యాలు సాధించాలని సూచించినారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశలు అంగనవాడి సిబ్బంది సమన్వయంతో తల్లి పాల ప్రాముఖ్యత లో కాన్పు కాగానే బిడ్డకు తల్లిపాలు( ముర్రిపాలు) పట్టించవలసిందిగా, ఈ పాలు మొదటి టీకా వలె వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, జ్వరాల నియంత్రణలో భాగంగా ఇంటింటి సర్వే ద్వారా ఉండకుండా డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పరిసరాల పరిశుభ్రత, దోమల పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలపై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# సొసైటీ నూతన అధ్యక్షుని ఎన్నిక సంక్షోభానికి అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలి

**-పిఏసిఎస్ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం..**

**తొలి సమయం మహబూబాబాద్/బయ్యారం ఆగష్టు 4:**
గత 20 రోజులుగా బయ్యారం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడి రద్దు, నూతన అధ్యక్షుడి ఎన్నిక విషయంలో కొనసాగుతున్న సంక్షోభానికి అధికార పార్టీ నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యేదే ప్రధాన బాధ్యత అని బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుడుం వీరభద్రం ఆరోపించారు. బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో అధికార వ్యవస్థలను పనిచేయకుండా ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు అడ్డుపడు తున్నారని అన్నారు. గత 20 రోజుల క్రితం బయ్యారం సొసైటీ చైర్మన్ పై కోపరేటివ్ అధికారులు అనర్హత వేటు వేసి, వెంటనే నూతన అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా బేఖాతరు చేసి సమావేశాలు జరగకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని, తద్వారా సొసైటీ పాలన కుంటుబడి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్దంగా నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఎందుకు అడ్డుపడుతున్నారో ఎమ్మెల్యే, కాంగ్రెస్




పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మెజారిటీ సొసైటీ డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాకుండా ప్రయత్నించి సొసైటీ పరిపాలన సంక్షోభంలో పడవేయడమే కాకుండా దీనిపై జిల్లా కోపరేటివ్ అధికారి నూతన తాత్కాలిక అధ్యక్షుడిగా బండారి మల్లయ్యను నియమిస్తే, ఆ ఆదేశాలను వెంటనే వెనక్కు తీసుకునే విధంగా ఎమ్మెల్యే ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, అధికారుల పనులపై ప్రజాప్రతినిధుల జోక్యం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఏ కారణంతో బండారి మల్లయ్య అధ్యక్షుడి నియామక ఉత్తర్వులను ఆపు చేశారో ఎమ్మెల్యే గారు సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే పాలకవర్గ అధ్యక్షుడి నియామకం ఉత్తర్వులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈజీఎస్ పనులను బయ్యారం జగ్గు తండా తదితర గ్రామపంచాయతీలకు కేటాయించకుండా తమకు అనుకూలమైన గ్రామపంచాయతీలకు మళ్ళించడం, ఇందిరమ్మ ఇండ్లను తన అనుకూలరకు మాత్రమే కేటాయించటం లాంటి చర్యలు ఎమ్మెల్యే పక్షపాత చర్యలకు నిదర్శనం అని వారు విమర్శించారు. నిస్పాక్షికంగా పనిచేస్తామని రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ఎమ్మెల్యే తన ప్రమాణాన్ని తుంగలో తొక్కి సొసైటీ మాజీ అధ్యక్షుడిని తిరిగి అడ్డదారిలో అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడానికే ఎమ్మెల్యే అధికారుల ఆదేశాలను అమలు కాకుండా అడ్డుకుంటున్నారని, ఇలాంటి చర్యలను విడనాడి నిష్పక్షపాతంగా, ప్రజానుకూలంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉన్నదని రామగిరి బిక్షం, తుడుం వీరభద్రంలు అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ నాయకులు నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య,బోనగిరి మధు,కేస మునీందర్ తదితరులు పాల్గొన్నారు..

## సెప్టెంబర్ 1న మహా ధర్నా సిపిఎస్ రద్దు పిఆర్సి సాధనే లక్ష్యం

**పిఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధారెడ్డి**

**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 4**
పిఆర్టియు టిఎస్ పెబ్బేరు మండల శాఖ అధ్యక్షులు దాసరి చిన్న రాములు గారు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ గార్ల ఆధ్వర్యంలో పెబ్బేరు మండల పరిధిలో ఘనంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధారెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి సూరచంద్రశేఖర్ గారు, గౌరవ అధ్యక్షులు సురగౌని రవీందర్ గౌడ్ గారు హాజరయ్యారు. మొదటగా కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదలుకొని మండల పరిధిలోని ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎంజెపి పాఠశాల, కేజీబీవీ మరియు పలు ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెజీరిటీ పాఠశాలల్లో 100కు 100% మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పీఆర్టీయు టీఎస్ సభ్యత్వశీ స్వీకరించి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మండల పరిధిలో సభ్యత్వాల సంఖ్యను పెంచుకుంటూ ఉపాధ్యాయుల ఆదరణను చురగొంటున్న ఏకైక సంఘం పీఆర్టియు టీఎస్ అని మండల ఉపాధ్యాయులు తెలిపారు. సిపిఎస్ రద్దు, పిఆర్సి సాధన కై సెప్టెంబర్ 1న మహాధర్నా మోరెడ్డి బౌద్ధా రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఇట్టి సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధారెడ్డి గారు



మాట్లాడుతూ టెట్ క్వాలిఫై విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వాన్ని ఒప్పించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ జారీచేయించిన ఘనత పీఆర్టియు టీఎస్ సంఘందే అని పేర్కొన్నారు. గౌరవ ఎమ్మెల్సీ శ్రీ శ్రీపాల్ రెడ్డి గారు ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పలు సమస్యలకు పరిష్కారాలను చూపారని తెలిపారు. సాంఘిక సంక్షేమ, ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో టైం టేబుల్ మార్పించిన ఘనత పిఆర్టియు టీఎస్ సంఘానిదే అని పేర్కొంటూ బీసీ గురుకుల పాఠశాలల్లో కూడా రానున్న అనతి కాలంలోనే టైం టేబుల్ మార్పిస్తామని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయినిలకు, అదేవిధంగా ఎస్.ఎస్.ఏ.లో పనిచేస్తున్న ఎం.ఐ.స. కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీ లకు మినిమం టైమ్ స్కేలు అమలు చేసి వారి సర్వీస్ను క్రమబద్ధీకరించాలని బాధ్యత సంఘం తీసుకుంటుందని తెలిపారుఅయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు అలాగే ఉన్నాయనీ వాటిలో ప్రధానంగా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్నిపునరుద్ధరించాలని, అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోపు మంచి ఫిట్మెంట్ తో పీఆర్సి ఇస్తామని మేనిఫెస్టో చెప్పిన ప్రభుత్వం ఇప్పటిదాకా ఆ ఊసే ఎత్తటం లేదని, ఆరు డీ.ఏ. లు పెండింగ్లో ఉన్నాయని, వీటన్నిటినీ ప్రభుత్వం సెప్టెంబర్ 1 లోపు చర్చలు పరిష్కరించని యెడల సెప్టెంబర్ 1న వేలాదిమందిఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తామని అందుకు జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు పెద్దమొత్తంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు అశోక్ వర్ధన్ రెడ్డి గారు, మహేష్ గారు, శర్మిష్ఠ దేవి గారు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వసంతపురం రాజుగారు, ప్రధాన కార్యదర్శి నాయిని విష్ణువర్ధన్ నాయుడు గారు, సీనియర్ సంఘ సభ్యులు నాగిరెడ్డి గారు, హరికుమార్ గారు, కృష్ణయ్య గౌడ్ గారు, దామోదర్ బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్న జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**తొలి సమయం మహబూబాబాద్ ఆగష్టు 4**
తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చనున్న "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ 05-08-2026 తేదీన మధ్యాహ్నం 12.00 గంటలకు



మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆగస్టు నెల మొత్తం జిల్లాలో సైబర్ నేరాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాలను నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్‌లు, ఓటీపీ, కేవైసీ, సోషల్ మీడియా, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. "సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు -- ఆలోచించు -- నిజం నిర్ధారించు -- సైబర్ భద్రత పెంచు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా 05-08-2026 నుండి ఆగస్టు నెల పొడవునా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, గ్రామ పంచాయతీలు మరియు సాధారణ ప్రజల భాగస్వామ్యంతో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు.

## 20 ఏళ్ల సేవల తర్వాత విధి నిర్వహణలోనే కనుమూత

**గుండెపోటుతో ముజీబ్ మృతి కుటుంబానికి ఆర్థిక చేయుత**

**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 4**
పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని 11వ వార్డులో నివసిస్తున్న ముజీబ్ (నైట్ వాచ్‌మెన్) మృతి చెందడం పట్ల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముజీబ్ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్‌గా తన సేవలను అందిస్తున్నారు.?విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి , మంగళవారం ఉదయం ప్రభుత్వ హాస్పిటల్ లోనే ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, అలాగే గతంలో ఇక్కడ పనిచేసిన



వైద్యులు ముజీబ్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి

పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.?ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, పూర్వ వైద్యులు స్వచ్ఛందంగా సేకరించిన రూ. 36,000/- రూపాయలు (నగదు) ఆర్థిక సాయాన్ని ముజీబ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... "ముజీబ్ ఆసుపత్రికి అందించిన సేవలు మరువలేనివి. ఆయనది చాలా పేద కుటుంబం. నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోవడం తీరని లోటు. ప్రభుత్వం కూడా స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డితో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు,,?

### 7వ వార్డు సభ్యుడు బాధవత్ జనార్ధన్

**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 4:**
గ్రామ అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే తనపై భౌతిక దాడికి దిగుతున్నారని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యుడు బాధవత్ జనార్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉన్నత విద్య అభ్యసించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. అయితే గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతి, నిధుల వినియోగంపై గ్రామసభల్లో ప్రశ్నించినందుకే తనపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. కేవలం ఆరు నెలల వ్యవధిలో గ్రామపంచాయతీ పేరుతో రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించారని, అందులోనే రెండు నెలల వ్యవధిలో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు వేలకుపైగా వ్యయం చేసినట్లు రికార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఖర్చులపై వివరణ కోరగా తనపై ఆగ్రహం వ్యక్తం చేసి గ్రామసభలోనే అందరి సమక్షంలో దాడికి యత్నించారని తెలిపారు. తాను ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన కోసం మాత్రమే ప్రశ్నిస్తున్నానని జనార్ధన్ అన్నారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను



వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### పెబ్బేర్ లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 4**
పెబ్బేరు నుండి వనపర్తికి వెళ్ళే రోడ్డు పనులు, రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు, పెబ్బేరు నుండి వనపర్తికి పోవు రోడ్డు పనులు వనపర్తి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెబ్బేరు సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన ధర్నా చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ వైస్ చైర్మన్ కర్రే స్వామి,కౌన్సిలర్లు హరిశంకర్ నాయుడు మంగరాయి మన్యం నాయకులు చిన్నయెల్లారెడ్డి సాయి రెడ్డి రాజశేఖర్ రామకృష్ణ సహదేవుడు శ్రీధర్ రెడ్డి గోవింద్ బలరాం సురేష్ బాలస్వామి యాదవ్ కిషోర్,శ్రీనివాస్ రెడ్డి,సురేష్, ,వేణు,,బసరాజు గౌడ్, రమేష్, కే బాలస్వామి,రమేష్ గౌడ్,భారతి,సువర్ణ మంగమ్మ రాజు, వేణు, రాజు,సీకే రాము, రమేష్, మరటీ మన్నెం నాయుడు, పవన్,ఉదయ్,ఉస్మాన్,బబ్లు,కురుమూర్తి, బాలకృష్ణ,వెంకట్ రెడ్డి, పరందాములు కరణ్, శ్యామ్‌లాల్,తదితరులు పాల్గొన్నారు.

## బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది!

- మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎసిడిపిఓ తేజ కళ్యాణి,
- కౌన్సిలర్ సురేష్.
- మరిపెడ మున్సిపాలిటీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.



**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 04:**
బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది లాంటివని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసీడీపీఓ తేజ కళ్యాణి, పట్టణ 14 వ కౌన్సిలర్ జాటోతు సురేష్ అన్నారు. మంగళవారంమరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సేవా నగర్, బ్యాంక్ కాలనీ, రాము తండా, గ్యామాతండ,హౌసింగ్ బోర్డు, మైనార్టీ కాలనీ, అంగన్వాడి కేంద్రాలలో సంయుక్తంగా ప్రపంచ తల్లిపాలవారోత్సవాలనుఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై చిన్న పిల్లలకు అన్నప్రసన్న ,అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం గర్భిణీలకు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే ముర్రుపాలుత్రాగించాలన్నారు. తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివన్నారు.తల్లిపాలు శ్రేష్టకరమైన పోషక విలువలు కలిగినవన్నారు.పిల్లలు బలవంతంగాఎదగడానికి తల్లిపాలే బలమైన పోషకాహారమని తెలిపారు. పుట్టిన బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. తల్లిపాలు పొందడం ప్రతి శిశువు హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వాన్ని,బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి. రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, కే. శ్రీమతి, రజిని, ఉమారాణి, శారద, అలీమా, హెల్పర్ సునీత,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మెటీరియల్ ఉపయోగించుకుంటేనే అభివృద్ధి

### -- సర్పంచ్ ఝాన్సీ నరేష్



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 4:**
ప్రభుత్వం పంపిణీ చేసిన మెటీరియల్ సక్రమంగా ఉపయోగించుకొని ప్రీ ప్రైమరీ పిల్లలు అభివృద్ధి చెందాలని పీక్ల తండా సర్పంచ్ గుగులోత్ ఝాన్సీ నరేష్ అన్నారు.మంగళవారం ఎంపీపీ ఎస్ బోడగుట్ట తండా ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు షూ, డ్రాయింగ్ బుక్స్,బ్యాగులు, పెన్సిల్లు, ఇతర స్టడీ మెటీరియల్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.విద్యార్థులను పలు అంశాల్లో పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గనె యాదగిరి, ఉపాధ్యాయురాలు పల్నాటి స్వప్న, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ గుగులోతు మైబు, గుగులోతు శిరీష,అంగన్వాడి టీచర్ గుగులోతు నీల, ఉప సర్పంచ్ గుగులోతు రవి,గూగులోత్ నరేష్ నాయక్, ప్రజా ప్రతినిధులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన జీఎం, డిప్యూటీ జీఎంలకు టిబీజీకేఎస్ ఘన సన్మానం

**తొలిసమయం కొత్తగూడెం ఆగస్టు 4**
: సింగరేణి కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్‌షాప్‌లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జీఎం (ఈడఎం) కోరిపల్లి రామమోహన్, డిప్యూటీ జీఎంలు దర్భ శ్రీనివాస్, కె. వేలాద్రిలను తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు నూతన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో





టిబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ రావు, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, డీవీవీ నాగేంద్ర ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శివకుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అమరేందర్, నాయకులు జెన్నీ జాకబ్, గణిపాక రమేష్, శంకర్ సింహా, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కురవి వీరభద్రుడిహుండీ లెక్కింపు రూ.53,97. 671లక్షల ఆదాయం

**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ/కురవిఆగస్టు 4**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కురవి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో భక్తులు తమ భక్తిని మరోసారి చాటుకున్నారు.ఆలయ అధికారుల పర్యవేక్షణలో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆలయ ఈవో నారాయణ మీడియాతో మాట్లాడారు..బ్యాంకు సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి నోట్లు,నాణేలను వేరు చేసి అనంతరం గంటల తరబడి లెక్కింపు చేపట్టారు.లెక్కింపు అనంతరం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం,శ్రీ భద్రకాళి అమ్మవారి హుండీ ద్వారా రూ.13,43,970 ఆదాయం వచ్చింది.అదేవిధంగా శ్రీ వీరభద్ర స్వామివారి ప్రధాన హుండీకి రూ.40,53,701 కానుకలు సమర్పించారు.ఈ రెండు హుండీల ద్వారా మొత్తంగా రూ.53,97,671ఆదాయం ఆలయానికి సమకూరిందన్నారు. అలాగే భక్తులు సమర్పించిన వెండి, బంగారం కానుకలను తిరిగి ఉండిలో వేయడం జరిగిందన్నారు.కొన్ని దేశాల కరెన్సీ కూడా కురవి వీరభద్రునికి సమర్పించుకున్నారని వాటిని పైసలుగా మార్చుకోవడం జరిగిందన్నారు.ఇటీవల ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి



మొక్కులు చెల్లించుకోవడం,ప్రత్యేక పూజలు చేయించుకోవడంతో ఈ స్థాయిలో ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.భక్తులు సమర్పించిన కానుకలను బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు.వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఉపయోగిస్తామని అన్నారు.కురవి వీరభద్ర స్వామి ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం.ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.ఈ లెక్కింపు కార్యక్రమంలోపరిశీలకులు,



దేవాదాయ ధర్మాదాయ శాఖ, మహబూబాబాద్ విభాగము వారు, ఆలయ ఈవో సత్యనారాయణ, దేవాలయ ఛైర్మన్ కొర్ను రవీందర్రెడ్డి , ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, దొంగల జనార్దన్ రెడ్డి , గడీల భిక్షపతి , గుగులోతు సోమ్లా, శ్రీ లక్ష్మి శ్రీనివాసా సేవా ట్రస్ట్, శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవాట్రస్ట్, శ్రీ అనంతాద్రి సేవాట్రస్ట్ మహబూబాబాద్ , శ్రీ దుర్గశివసాయి సేవ ట్రస్ట్, శ్రీవారి ట్రస్ట్ మణుగూరు సభ్యులు సుమారు 234 మంది లెక్కింపులో పాల్గొన్నారు.

## మద్యం నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య
- సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 4**
ప్రభుత్వం బడ్జెట్ ఆదాయ పెంపుదల కొరకు మద్యం దుకాణాల తోపాటు బెల్టు షాపులను విపరీతంగా పెంచి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని మద్యం నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆగస్టు 4న మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం వినియోగం ఏటా 6,7 శాతం పెరుగుతున్నట్టు గణంకాలు చెబుతున్నాయి 2016 లో దుకాణాల వేలంపాట ద్వారా 12,706 కోట్ల ఆదాయం రాగా 2024 25 లో 39వేల 500 కోట్ల



ఆదాయానికి పెంచుకున్నారు మద్యం అమ్మకాలపై టాక్స్ ద్వారా మరో 40 వేల కోట్ల ఆదాయం వస్తుంది మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయల ఆదాయానికి అవకాశం కల్పించుకున్నారు ఆరోగ్యాలు కాపాడుకోవాలని అడ్వర్టైజ్మెంట్లు ద్వారా ప్రచారం చేస్తూ మరోవైపు మద్యం వినియోగాన్ని పెంచుతున్నారు లైసెన్స్ దుకాణాలే కాక గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా పార్సిల్స్ డోర్ డెలివరీ చేస్తూ గ్రామాల్లో ఏరులై పారేలాగా మద్యం కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు ఎం ఆర్ పి రేట్లకు మించి అమ్ముతూ ప్రజలను చూసుకుంటున్నారని వారన్నారు ఇంత నడుస్తున్న ఎక్సైజ్ శాఖ వారు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు ఉన్న చట్టాలను కూడా అమలు చేయడం లేదు ప్రజల ఆరోగ్యాన్ని గమనించి మద్యం అమ్మకాలు నియంత్రించాలని ప్రజల ఆర్థిక పరిస్థితికి నష్టం రాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి తూము విజయ్ కుమార్ పోలెపాక గణేష్ బయ్య సురేష్ అల్వాల ఏకమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు గీతబంధు సేవా ట్రస్ట్ అండ

- సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం
- ఒండు కుటుంబాలకు రూ.20 వేల చొప్పున చేయూతనిచ్చిన గీతబంధు సేవా ట్రస్ట్

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 4:**
గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న గీతబంధు సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ మానవతా దృక్పథంతో కేసముద్రం ప్రాంతంలోని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మల్లేశం ఇటీవల తాడిచెట్టుపై గీత వృత్తి నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే విలేజ్ కేసముద్రంకు చెందిన ఉట్కూరి శ్రీనివాస్ తాడిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కాళ్లు, చేతులు, నడుముకు తీవ్ర గాయాలు కావడంతో సుమారు పది రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంలో, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి.

**సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో బాధిత కుటుంబాలకు చేయూత**
కాగా బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీఐ గా ప్రభుత్వ విధులలో సేవలు అందిస్తున్న బుర్ర సురేష్ గౌడ్ ఈ విషయాన్ని గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో స్పందించిన ట్రస్ట్ ప్రతినిధులు కేసముద్రానికి చేరుకుని రెండు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.గౌడ సంఘం సభ్యులు సీఐ బుర్ర సురేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గీత కార్మికుల కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారి కష్టాలను గీతబంధు సేవా ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లి ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం



అందేలా చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.

**ఏ రాష్ట్రంలో గీతన్నకు ఆపద వచ్చినా అండగా ఉంటాం**
గీతబంధ్ ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ.. గీత కార్మికులు ఏ రాష్ట్రంలో ఉన్నా వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు గీత వృత్తిలో పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోయిన వారికి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమన్నారు.గీత కార్మికులు సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాలు ఆపద సమయంలో ఇబ్బందులు పడకుండా అవసరమైన సమయంలో సహాయం అందించాలనే లక్ష్యంతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు.రాబోయే రోజుల్లో కూడా గీత కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా గీతబంధు సేవా ట్రస్ట్ ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

**గీతబంధు సేవా ట్రస్ట్ సేవలు అమూల్యం-- స్థానిక గౌడ సంఘం నాయకులు**
ఈ సందర్భంగా కన్నె కన్నయ్య గౌడ్, మోడం రవీందర్ గౌడ్, రడం వెంకన్న గౌడ్, సమ్మె గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తదితరులు మాట్లాడుతూ.. రాష్ట్రాలు వేరైనా గీత కార్మికుల కోసం స్పందించి కేసముద్రం వచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్



సేవలు అమూల్యమైనవని కొనియాడారు.గీత కార్మికుల కుటుంబాలు కష్టాల్లో ఉన్న సమయంలో వారి బాధను అర్థం చేసుకుని, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి కేసముద్రం వరకు వచ్చి గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలవడం గౌడన్నల ఐక్యతకు, మానవతా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా గీత కార్మికులకు అవసరమైన సమయంలో ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**సింహాచలం కి ఘన సన్మానం**
బాధిత గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం ని ఘనంగా సన్మానించి,శాలువాతో సత్కరించి అభినందించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జోగు డాంగయ్య గౌడ్,బండారి విజేందర్ గౌడ్,చింతనూరి వెంకన్న గౌడ్,గండి శ్రీనివాస్ గౌడ్, పబ్బతి సారంగపాని,బండారి గోపి గౌడ్,ఓరుగంటి వెంకన్న,పోడేటి దినేష్ గౌడ్,రడేం శ్రీనివాస్ గౌడ్,దొమ్మటి రాజు గౌడ్,బండారు గోపిచందర్,బండారు రాజు గౌడ్,బండారు శ్రవణ్ గౌడ్,పబ్బతి సత్యనారాయణ గౌడ్,బాధిత కుటుంబ సభ్యులు, గీత బంధ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తొలి సమయం, వనపర్తి, ఆగస్టు 04**
కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలకు నాయకుల పిలుపు పానగల్ మండల కేంద్రంలో సి ఐ టి యు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఆధ్వర్యంలో మండల సదస్సు సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సి ఐ టి యు ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్ల బాల్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేగి చెట్టు నిరంజన్ సర్పంచ్ మాట్లాడుతూ ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర కోడ్స్ తీసుకొచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నారు , 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలకు పని దినాన్ని తీసుకురావడం,కార్మికులకు తీరని నష్టం చేసే విధంగా ఉన్నాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి వీబీ రాంజీ పేరుతో ఉపాధి హామీని నీరుగార్చే విధంగా రాష్ట్రం వాటా 40% ఇస్తే కేంద్రం వాట 60% జమ చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గత ప్రభుత్వాలు 90% కేంద్రం నుంచి నిధులు ఇచ్చే వాళ్ళని వెంటనే విబి రాంజీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమని రగిలించి భారత దేశ ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వాళ్ళని ఈ దేశం నుంచి తరిమేసినరు, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకి కారు చౌకగా ప్రభుత్వ రంగ




సంస్థలను భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని ధ్వంసం చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు చౌకగా అమ్మేయడం జరుగుతుందని అందులో భాగంగానే భారతదేశ కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను రైతాంగాని పరోక్షంగా బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలు తీసుకురావడం సరి అయినది కాదని ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో భారతదేశ ప్రజల యొక్క మౌలిక హక్కులని కాపాడడం కోసం కార్మిక వర్గాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి త్యాగానికైనా కార్మిక వర్గం ముందుండి పోరాడుతుందని ఇలాంటి మోడీలను ఎంతోమందిని ఇంటికి పంపిందని అలాంటి నరేంద్ర మోడీ కార్మికులతో చెలగాటమాడుతున్నాడని రాబోయే కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మికులు కర్షకులు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, జిల్లా నాయకులు జంబులయ్య సర్పంచ్, భాస్కర్, సిఐటియు నాయకులు, శ్యామల, మహేశ్వరి, రేణుక ,సుజాత, లక్ష్మి, సుగ్రీవుడు, చందు, రంగస్వామి, బాలస్వామి, తిరుపతయ్య, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 జైల్ భరో విజయవంతం చేయాలి.

- సి.ఐ. టీ. యు.
- విధులకు దూరంగా ఉంటామని అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన ఆశా వర్కర్లు.



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 04:**
క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఇల్లందు మండలంలోని రొంపేడు, కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశాల్లో ఆగస్టు 10న విధులు నిర్వహించబోమని పేర్కొంటూ సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. రొంపేడు, కొమరారం పీహెచ్‌సీలలో లక్ష్మి, చుంచు విజయ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు చీమల రమణ, మల్లేశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పనిభారం రోజురోజుకూ పెరుగుతోందని, కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు అదనపు పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. గర్భిణీ కేసుల నమోదు పెంచాలని ప్రభుత్వ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ తగిన గుర్తింపు, భద్రత, వేతనాలు లేకుండా అధిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు నిరసనగా నిర్వహించే ఆగస్టు 10 జైల్ భరో కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో ఇర్ఫ, చంద్రకళ, పడిగ పూర్ణ, యశోద, సరిత, రాధ, సుజాత, విజయకుమారి, మంగమ్మ, ప్రసూన, ఈశ్వరి, పార్వతి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీఎంఎస్ పోరాటం ఫలించింది.

- మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయింపు.
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీఎంఎస్ నాయకులు.
- ఇల్లందు గనుల్లో మిఠాయిల పంపిణీ.



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 04:**
మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్. సి .సి .ఎల్)కు కేటాయించడంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్ సి ఎం కె ఎస్--బి ఎం ఎస్) నిరంతరం చేసిన పోరాటం ఫలించిందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందు గనులు, వివిధ విభాగాల్లో కార్మికుల మధ్య మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.అలాగే సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు ఏరియాకు జేకే-5ఓసీ (జె.కె-5 ఓ .సి) ఎక్స్‌టెన్షన్ పూసపల్లి గనిని వీలైనంత త్వరగా ప్రారంభించాలని, అలాగే కొత్తగూడెం పిట్-3 బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయించేలా కేంద్ర మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. దీంతో ఇల్లందు ఏరియా మనుగడతో పాటు కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని ఇల్లందు కార్మికులు, ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు నాయని సైదులు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు పి. ప్రదీప్, బి. బాలాజీ, జి. రాజశేఖర్, వై. నాగేశ్వరరావు, పరంజ్యోతి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ప్రభుత్వ పాఠశాల ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

**పి .డి. ఎస్. యు.**



**తొలి సమయం, టేకులపల్లి; ఆగస్టు, 04:**
టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన విద్యార్థుల పరస్పర ఘర్షణపై సమగ్ర విచారణ జరిపి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రణయ్ కుమార్, జె. గణేష్ మాట్లాడుతూ, తరగతుల సమయంలోనే పదో తరగతి విద్యార్థులు ఘర్షణకు దిగి దాడులు చేసుకున్న ఘటనపై పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఘటనపై విచారణ చేపట్టకుండా విద్యార్థులకు టీసీలు ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రవర్తన, మధ్యాహ్న భోజన నాణ్యత, తాగునీరు, మరుగుదొడ్ల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించి, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.




# 40 ఏళ్లుగా వినియోగిస్తున్న ప్రధాన రహదారిపై మట్టి కుప్పలు

- తొలగించకపోతే ఆందోళన తీవ్రం
- గ్రామపంచాయతీ వద్ద ప్రజల నిరసన

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 04:**
బాలాజీ నగర్, సంజయ్ నగర్, ఆజాద్ నగర్, కోరగుట్ట ప్రాంతాల ప్రజలు గత 40--50 సంవత్సరాలుగా వినియోగిస్తున్న ప్రధాన రహదారిపై భారీగా మట్టి కుప్పలు పోయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మూడు కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శిని నిలదీశారు.ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, సంజయ్ నగర్ మీదుగా ప్రధాన రహదారికి వెళ్లే ఈ మార్గంలో ఇటీవల పెద్దఎత్తున మట్టి కుప్పలు పోయడంతో వాహనాలు, నడకదారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుండగా, ఆటో డ్రైవర్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మట్టి కుప్పలను తొలగించి సమీపంలోని లోయలో పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఈ రహదారిని శాశ్వతంగా



మూసివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన స్థానికులు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎలాంటి నిర్ణయాలనైనా ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకుడు నిమ్మల రాములు మాట్లాడుతూ, ప్రజలు దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న రహదారిని అడ్డుకోవడం సమంజసం కాదని, వెంటనే మట్టి కుప్పలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజల



సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పులి సైదులు, స్థానిక నాయకులు, మూడు కాలనీలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని గ్రామపంచాయతీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు యథావిధిగా రాకపోకలు కల్పించాలని వారు కోరారు.

# బలమైన భవిష్యత్తుకు తల్లి పాలే పునాది

- డబ్బా పాలు వద్దు- తల్లిపాలే ముద్దు
- పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలు
- సర్పంచ్ ధారావత్ కైక
- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

తరంగాల
మండలంలోని క్యాంపు తండాగ్రామపంచాయతీ పరిధి మాత్య తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ తిరునగరి వాణి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ కైక,ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ.. బలమైన




భవిష్యత్తుకు తల్లి పాలే పునాది లాంటివని పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలని ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజులపాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృతులు, విటమిన్- ఏ సమృద్ధిగా ఉంటాయని పిల్లలకు అస్తమా మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి రక్తస్రావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దరావత్ శేఖర్, మాజీ ఎంపీటీసీ దరావత్ రవి,పంచాయతీ కార్యదర్శి మనోజ్,అంగన్వాడి టీచర్లు తిరునగరి వాణి, బానోత్ స్వప్న, గుగులోత్ నీల,పాఠశాలఉపాధ్యాయులు ఉపేందర్ బాలింతలలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌కు ముందు చూపులేదు..కాఫర్ డ్యామ్ ఇప్పటికే కట్టాల్సింది

రేవంత్‌కు ముందు చూపు లేదని.. కన్నెపల్లి దగ్గర కాఫర్ డ్యామ్ కడితే ఇప్పటికే నీళ్లు లిఫ్ట్ చేసే వారమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్ తన మనవడి కోసం మెస్సీతో ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాటు చేసి రూ.వంద కోట్లు ఖర్చుపెట్టారని.. ఆ డబ్బులతో కాఫర్ డ్యామ్ పూర్తయ్యేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఏం చదువుకున్నారో తెలియదని.. ఇంజినీర్లనే అవమాన పరుస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాధారం అని.. పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మరోవైపు.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు బాగానే ఉన్నాయని స్పష్టం చేశారు. 2004 నుంచి 2014 దాకా ఏపీ, మహారాష్ట్ర, కేంద్రం ఇలా మూడు చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయని.. అయినా తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజ్ కట్టడానికి మహారాష్ట్రతో నాడు ఒప్పందం కుదరలేదని చెప్పారు.




కేసీఆర్ సీఎం కాగానే తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో మాట్లాడారని.. 152 మీటర్లకు మహారాష్ట్ర ఒప్పుకోలేదని చెప్పారు. అది సాధ్యం కాకపోవడం వల్లనే మేడిగడ్డకు మారారని.. 240 టీఎంసీల లభ్యత ఉంది కనుకే మేడిగడ్డకు వెళ్లారని వెల్లడించారు. కాళేశ్వరం కూలేశ్వరం కాలేదని.. కేవలం రెండు పిల్లర్లే కుంగాయని తెలిపారు. ఎల్లంపల్లి దగ్గర గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకెళ్లొచ్చని ఓ మంత్రి అంటున్నారని.. లిఫ్ట్ చేయనిది నీళ్లు గ్రావిటీ ద్వారా వెళ్లవని సూచించారు. తుమ్మిడిహెట్టి నిర్మించినా లిఫ్ట్ ఏర్పాటు చేయాల్సిందేనని తెలిపారు. ఎల్లంపల్లి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమేనని.. ఈ 20 టీఎంసీలు కాళేశ్వరం 240 టీఎంసీల ప్రాజెక్టులో భాగమేనని చెప్పారు. ఎల్అండ్‌టీ సంస్థ మరమ్మతుకు ముందుకొచ్చినా కేసీఆర్ మీద కోపంతో రేవంత్ పనులు చేయించుకోవడం లేదని.. ఇప్పటికైనా మూర్ఖపు ఆలోచనలు వీడాలని సూచించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయాలని.. కేసీఆర్ మీద ద్వేషం ఉంటే ఎన్నికల్లో చూసుకోవాలని.. నీళ్లివ్వాలనే బాధ్యతను మరచిపోవద్దని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్‌కుమార్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా సదస్సు

తెలంగాణలో యువత భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్రంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలను రక్షణ కవచాలుగా మారుస్తూ ఈగిల్ ఫోర్స్ సరికొత్త కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని సోమాజిగూడ లోక్ భవన్‌లో గవర్నర్ అధ్యక్షతన జరిగిన మై భారత్ నషా ముక్త్ యువ సదస్సులో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం పోలీసు చర్యలతోనే కాకుండా, విద్యాసంస్థల భాగస్వామ్యంతోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని ఈ సదస్సు తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 ప్రధాన విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు హాజరైన ఈ భేటీలో, క్యాంపస్‌లను మాదకద్రవ్యాల రహిత తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికను రూపొందించారు.ఈ సదస్సులో ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పాల్గొని, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న డ్రగ్స్ పరిస్థితిపై ప్రతినిధులకు సమగ్రమైన నివేదికను సమర్పించారు. సందీప్ శాండిల్య తెలిపిన వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాల ముఠాలు ప్రధానంగా విద్యార్థులను, యువతను తమ బలిపశువులుగా మార్చుకుంటున్నాయి. రాష్ట్రంలోకి డ్రగ్స్ ప్రవేశించే మార్గాల నుంచి మొదలుకొని, అవి క్షేత్రస్థాయిలో సరఫరా అయ్యే గొలుసుకట్టు విధానం వరకు ఈగిల్ ఫోర్స్ నిశితంగా గమనిస్తోంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగిల్ ఫోర్స్ ఇప్పటికే నిఘా కార్యకలాపాలను, ప్రత్యేక ఆపరేషన్లను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. కేవలం నిందితులను పట్టుకోవడమే కాకుండా, డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించి వారికి పునరావాసం కల్పించడంలో ఈగిల్ ఫోర్స్ క్రియాశీలక పాత్ర పోషిస్తోందని సందీప్ శాండిల్య స్పష్టం చేశారు. క్యాంపస్‌లలో డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వర్సిటీ యాజమాన్యాలు పోలీసులతో చేతులు కలపాలని సదస్సు నిర్ణయించింది. విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, రహస్య నిఘా ద్వారా డ్రగ్స్ సరఫరా చేసే మూలాలను కనుగొనాలని నిర్ణయించారు. ముఖ్యంగా డ్రగ్స్ బారిన పడే అవకాశం ఉన్న విద్యార్థులను గుర్తించడం, వారికి తోటి విద్యార్థుల ద్వారానే కాకుండా నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించడంపై వర్సిటీలు దృష్టి సారించాలని సందీప్ శాండిల్య సూచించారు. విద్యార్థులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉండేందుకు క్యాంపస్‌లలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, క్రీడలను ప్రోత్సహించాలని వీసీలకు కోరారు. అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులను ఈ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములను చేయడం ద్వారా విద్యాసంస్థల్లో సురక్షితమైన వాతావరణం నెలకొంటుందని అధికారులు అభిప్రాయపడ్డారు. గవర్నర్ సారథ్యంలో జరిగిన ఈ భేటీలో వీసీలందరూ డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడటం తమ ప్రాథమిక బాధ్యతని, ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఇచ్చిన సూచనలను, నివేదికలోని అంశాలను తూచా తప్పకుండా పాటిస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంస్థలు, చట్ట అమలు సంస్థలు విద్యా సంస్థలు సమిష్టిగా పోరాడినప్పుడే నషా ముక్త్ తెలంగాణ స్వప్నం తీర్మానించింది.

# ప్రైవేటు ఇంటర్నెట్ బిల్లులకు చెక్.. ఇక అన్ని ప్రభుత్వ ఆఫీసులలో 'టీ-ఫైబర్'

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ ఒకటి నుంచి కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. ఆ గడువు దాటిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవల నిమిత్తం ప్రైవేట్ ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దని స్పష్టం చేశారు. మంగళవారం సెక్రెటేరియట్‌లో టీ-ఫైబర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మంత్రి మాట్లాడుతూ.. టీ-ఫైబర్ నెట్‌వర్క్ వినియోగం ద్వారా ఏటా ప్రభుత్వానికి సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశముందని వెల్లడించారు. అంతేకాకుండా.. ఇంట్రానెట్ బేసిస్‌లో సెక్యూర్డ్ ఇంటర్నెట్ యాక్సెస్ కల్పించడం ద్వారా రాష్ట్ర డేటా సెంటర్‌కు అనుసంధానం ఏర్పడి.. పూర్తిస్థాయి డేటా సెక్యూరిటీ చేకూరుతుందన్నారు. ఆరు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 4,487 ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు ఇప్పటికే సుమారు రూ.13 కోట్లు ఆదా అయ్యిందన్నారు. మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సేవలను విస్తరించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తలెత్తే లోపాలను



ఎప్పటికప్పుడు సరిచేస్తూనే.. రాబోయే రోజుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (టీ-స్వాన్)ను నెల రోజుల్లోపు పూర్తిస్థాయిలో టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీకి పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని టీ-ఫైబర్‌కు సూచించారు. అలాగే.. ఇంటింటికీ ఇంటర్నెట్ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని, దీనికోసం ప్రిన్సిపుల్ మానిటైజేషన్ పార్ట్‌నర్‌ను ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి సంజయ్‌జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...